బుద్ధి కుశలత, నైతిక సామర్థ్యమే విద్యా లక్ష్యం

జూలై 02 తరువాయి

3. ఆధునిక యుగం

- 1498లో సముద్ర మార్గం ద్వారా భారత దేశంలోకి ప్రవేశించిన పోర్చుగీసు నావికుడు వాస్కోడిగామా రాకతో ఆధునిక యుగం ప్రారంభమైంది.
- భారతీయ విద్యావ్యాప్తికి జోక్యం చేసుకున్న విదేశీయుల వరుసక్రమం
- P- పోర్చుగీసు - 1575లో బాంబేలోని బాంద్రా దగ్గర సెయింట్ ఆన్స్ విద్యాసంస్థను సెయింట్ ఫ్రాన్సిస్ గ్జేవియర్ స్థాపించాడు
- D- డచ్
- F- ఫ్రెంచ్ - వీళ్లు పుదుచ్చేరి, కారైకల్ వంటి ప్రాంతాల్లో కూడా విద్యాసంస్థలు ప్రారంభించారు
- B - బ్రిటిష్ - 1600, డిసెంబర్ 31న ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించారు

మిషనరీ స్కూల్

- క్రైస్తవ మత వ్యాప్తి, బైబిల్ బోధన, ఆదివారం సెలవు, దేశం మొత్తం ఏకీకృత ప్రణాళిక విధానం, ఏకోపాధ్యాయ బోధన వద్దు
- సిలబస్‌కి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు
- చార్లెస్ గ్రాంట్ (1767 - 1773)
- చార్లెస్ గ్రాంట్ ఒక సాధారణ మిలిటరీ అధికారి
- భారతీయులకు ఆంగ్ల ప్రాధాన్యతను వివరించాడు. అందువల్ల ఇతడిని ఆధునిక విద్యకు పితామహుడు అంటారు.
- 1592లో బ్రిటిష్‌వారికి అబ్జర్వేషన్స్ అనే నివేదికను సమర్పిస్తూ రెండు ముఖ్య విషయాలను పేర్కొన్నారు.
  1. భారతీయులకు ఆంగ్ల భాషను నేర్పించాలి.
  2. క్రైస్తవ మతవ్యాప్తి

నోట్ : విల్‌బర్‌ఫోర్స్ అనే వ్యక్తి సహాయంతో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. కానీ బ్రిటిష్ వారు ఆమోదించ లేదు

1813 చార్టర్ చట్టం

- చార్లెస్ గ్రాంట్ సిఫారసులను దృష్టిలో ఉంచుకొని బ్రిటిష్ రూపొందించిన చట్టం

ఈ చట్టంలోని ముఖ్య అంశాలు

- వివిధ దేశాల నుంచి వచ్చిన క్రైస్తవ మిషనరీలకు, క్రైస్తవ మత ప్రచార కార్యకలాపాలకు కావాల్సిన పూర్తి స్వేచ్ఛ కల్పించడం
- బెంగాల్ గవర్నర్‌ను ఇతర సంస్థానాల గవర్నర్లకు పై అధికారిగా గుర్తించడం
- భారతీయ పౌరులను ప్రభుత్వ ఉద్యోగాల్లో కులం, జాతి ఆధారంగా తీసుకోకూడదు
- భారతీయ విద్య కోసం 43వ క్లాజ్ అనుసరించి రూ.1,00,000 కేటాయించారు
- ఈ లక్ష రూపాయలతో భారతదేశంలో స్టేట్ ఎడ్యుకేషన్ సిస్టం లేదా రాష్ట్రంలో విద్యావిధానానికి నాంది పలుకుతుందని భావించారు కానీ దీని వల్ల ప్రాక్‌పశ్చిమ వివాదం ఏర్పడింది

ప్రాక్ పశ్చిమ వివాదం

ఇది 2 భాగాలు

1. ప్రాశ్చ్య వివాదం - భారతీయ భాషలు భారతీయ విద్యా పరిజ్ఞానాన్ని అందించాలి. దీన్ని సమర్పించిన బ్రిటిష్ వ్యక్తులు
. వారన్ హేస్టింగ్స్ (మొదటి బ్రిటిష్ గవర్నర్ జనరల్)



- జనరల్ మింటో (నాటి బెంగాల్ గవర్నర్ సంస్కృత పర్షియన్ వంటి భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్‌ను కూడా బోధించాలని పేర్కొంటూ బాలికల విద్యలో కుట్టు అల్లికలు, కుటీర పరిశ్రమ నిర్వహణను ప్రవేశపెట్టారు)

2. పాశ్చాత్య విధానం - విదేశీ భాషలు, విదేశీ పరిజ్ఞానమే ఉండాలి. దీన్ని సమర్థించిన బ్రిటిష్ వారు చార్లెస్ గ్రాంట్, లార్డ్ మెకాలె, రాజారామ్మోహన్ రాయ్.

రాజారామ్మోహన్ రాయ్

- మహిళలకు ఆస్తి హక్కు ఉండాలని, వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ, బాల్య వివాహాలను అరికడుతూ, బ్రహ్మసమాజాన్ని కూడా స్థాపించారు
- తూర్పు పశ్చిమ సంస్కృతుల అనుసంధానంతో విద్యను ప్రవేశపెట్టారు. 1817లో హిందూ కళాశాలను స్థాపించారు.
- 1833లో చార్టర్ చట్టం సవరణ చేశారు
- 1813 నుంచి 1834 వరకు ఉన్న ఈ కాలాన్ని ప్రజ్ఞావంతుల కాలం అని పిలుస్తారు

లార్డ్ మెకాలే ప్రతిపాదనలు 1835

- చార్టర్ చట్టంలో ప్రతిపాదించిన రూ.1,00,000 నిధికి సంబంధించి సమస్యను పరిష్కరించమంటూ జీసీపీఐ అనే కమిటీకి అధ్యక్షుడిగా నాటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ సలహా సంఘంలో న్యాయ శాఖ విభాగంలో ఉన్న లార్డ్ మెకాలేని 1835 ఫిబ్రవరి 2న నియమించారు
- నాటి బెంగాల్ గవర్నర్ విలియం బెంటింక్ కాలంలో లార్డ్ మెకాలే
- విద్య ద్వారా ఆంగ్లేయులకు, సామాన్య స్థాయి భారతీయులకు మధ్యవర్తిత్వం వహించేలా మధ్య వర్తులను తయారుచేసుకోవాలి
- భారతీయుల్లో రంగు, రక్తంలోనే భారతీయులు తప్ప వారి ప్రజ్ఞ బ్రిటిష్ అభివృద్ధి వైపు ఉండాలి
- ఉన్నత వర్ణ భారతీయులను చేరదీసి వారికి కొన్ని పదవులను ఇవ్వడం ద్వారా భారతీయుల నుంచి తిరుగుబాటును నియంత్రించవచ్చు.
- భారతదేశంలో ఉన్నత వర్ణాల వారి మాట కింది వారు వింటారు. అందుకే ఉన్నత మధ్య వర్ణాల వారికి ఆంగ్లం నేర్పిస్తే చాలు. కింది వారికి దానంతట అదే చేరువవుతుంది. దీన్నే 'అధోముఖ వడపోత సిద్ధాంతం' అని పేర్కొన్నారు.
- మతంపై తటస్థతను పాటించారు. భారతీయుల సంస్కృతి అతి ప్రాచీనమైనది
- ఆధునిక విజ్ఞాన భాండాగారానికి ఆంగ్లమే ఒక తాళం చెవి వంటిది
- ఇంగ్లండ్ పునరుద్ధరణకు గ్రీకు భాష ఏ విధంగా ఉపయోగపడిందో భారతదేశ అభివృద్ధికి ఆంగ్లం అటువంటిది.
- భారతీయులకు పాశ్చాత్య విజ్ఞానాన్ని అందించాలి
- భారతదేశం, ఆసియా దేశాల సాహిత్యం మొత్తం ఇంగ్లిష్ గ్రంథాలయంలోని ఒక అరలోని పుస్తకాలతో సమానం

ఇంగ్లిష్ మీడియం

- WES హోలండ్ - లార్డ్ మెకాలేని సమర్థిస్తూ 1835లో నవభారతం ఉద్భవించింది అని పేర్కొన్నారు.

జాన్ టైట్లర్

- లార్డ్ మెకాలేకి సమకాలికుడు. మెకాలే వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ భారతీయ సంస్కృతి తప్పులను తరిమి సత్యాన్ని ప్రకటిస్తుంది.

లార్డ్ హోర్డింగ్

- లార్డ్ మెకాలే నుంచి ప్రేరణ పొందిన ఇతను 1844లో ఆంగ్లంలో అభ్యసిస్తేనే ప్రభుత్వ ఉద్యోగాలు అని ప్రకటించారు

చార్లెస్ గ్రాంట్

- ఇతడు మెకాలేకి మార్గదర్శకుడు

చార్లెస్ ఉడ్/ ఉడ్స్‌డిస్పాచ్ (1854)

- లార్డ్ మెకాలే, లార్డ్ హోర్డింగ్ ప్రకటనల వల్ల భారతదేశ విద్య వ్యవస్థలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిరక్షించి అనుసరించాల్సిన విద్యావిధానాన్ని సూచించమని కంపెనీ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ అధ్యక్షుడు అయిన చార్లెస్ ఉడ్స్‌ను ఈస్ట్ ఇండియా కంపెనీ సంప్రదించింది.
- 1854లో ఇతడు అందించిన నివేదికనే 'ఉడ్స్ డిస్పాచ్' అని అంటారు
- భారతదేశంలో విద్యను అందించడం బ్రిటిష్ ప్రభుత్వ బాధ్యత
- విద్యాలక్ష్యం - విద్యార్థుల్లో బుద్ధి కుశలత, నైతిక సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉండాలి
- భారతీయులను సేవకులుగా పరిగణించరాదు
- వీరి ప్రజ్ఞ, నైతికత ఈస్ట్ ఇండియా కంపెనీ అభివృద్ధి వైపు ఉండాలి.
- ఆంగ్లంపై అభిరుచి, ఆసక్తి ఉన్నవారికే బోధించాలి. లేదా మాతృభాషకు అవకాశం
- సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషల ఉపయోగాన్ని గుర్తించి నియతవిద్య సంస్థల్లో భారతీయ భాషల అధ్యయనం చేయాలని ప్రతిపాదించారు.
- మహిళా విద్య కోసం కృషిచేసేవారికి అంటే ఆ సంస్థలకు, వ్యక్తులకు ప్రోత్సాహకాలు కల్పించాలి.
- విద్యను కింది విధంగా వివిధ స్థాయిలుగా పేర్కొనాలి. అవి
- ప్రాథమిక పాఠశాల స్థాయి, మాధ్యమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు
- ప్రతి రాష్ట్రంలో విద్యావ్యవహారాలను క్రమబద్ధంగా నిర్వహించడానికి తగిన సామర్థవంతమైన సిబ్బందితో విద్యాశాఖలను ఏర్పాటు చేసి ప్రజావిద్య నిర్దేశ అధికారిని (పర్యవేక్షకులు) నియమించాలి. అంటే ప్రతి సంస్థానంలోను ప్రజాసూచన విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్)లను ఏర్పాటు చేసి ఈ శాఖ అత్యున్నత అధికారిగా సంచాలకులను(డైరెక్టర్) నియమించాలి, అతని సహాయకులుగా ఉప విద్యాధికారి ఉండాలి.
- డీపీఐలను మొదటిగా ఈ 5 ప్రాంతాల్లో స్థాపించాలి.
  1. బెంగాళ్ 2. ముంబై
  3. మద్రాసు 4. ఆగ్రా
  5. పంజాబ్
- విద్యలో ప్రైవేట్ యాజమాన్యాన్ని కూడా ప్రోత్సహించాలి. వీరికి విద్యాలయాలు స్థాపించడానికి తగిన ప్రోత్సాహం, సహాయక గ్రాంటులు గ్రాంట్ ఇన్ ఎయిడ్ విధానం ఉండాలి.
- రాష్ట్రాలు, కేంద్రాలు విశ్వవిద్యాలయాలను స్థాపించాలి. కలకత్తా, బొంబాయి, మద్రాసులో మొదటగా కేంద్రాలుగా ప్రారంభించాలి.
- ఉపాధ్యాయులకు శిక్షణ సంస్థల ఆవశ్యకత అంటే ప్రతి సంస్థానంలోను ఉపాధ్యాయులు శిక్షణ పాఠశాలలను ప్రారంభించారు (టీచర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్)
- వృత్తి విద్యను అందించే పాఠశాలలను, కళాశాలలను అవసరమైన ప్రాంతాల్లో స్థాపించాలి.
- 1823లో బొంబాయి గవర్నర్ ఎల్ఫిన్ స్టోన్ తన నివేదికలో ఉపాధ్యాయులకు శిక్షణ అనే అంశాన్ని ప్రస్తావించాడు.
- చార్లెస్ ఉడ్‌ను ఆధునిక విద్యావిధానానికి పితామహుడు అంటారు. హెచ్ ఆర్ జేమ్స్ దీన్ని మాగ్నాకార్టాగా వ్యవహరించారు.
- మాగ్నాకార్టా అంటే హక్కుల పత్రం
- చార్లెస్ ఉడ్ సిఫారసులతో భారతదేశంలో కలిగిన మార్పులు
- పాఠశాలలో ఫీజుల ప్రస్తావన
- బెంగాల్ సంస్థానం మొదటిసారి ఫీజులను ప్రారంభించింది.
- 1857లో కలకత్తా, బొంబాయి, మద్రాసులో విశ్వవిద్యాలయాల ఏర్పాటు
- విశ్వవిద్యాలయాల్లో చేరడానికి ప్రవేశ పరీక్ష మెట్రిక్యులేషన్
- 1871లో రాష్ట్రాల్లో విద్యాశాఖలు కూడా ఏర్పడ్డాయి
- డీపీఐల ద్వారా ఒక అకడమిక్ శాఖ, తనిఖీ శాఖలు ఏర్పాటుచేసి పాశ్చాత్యప్రణాళిక అమలు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు
- 1878 వరకు ఇంగ్లండ్‌లో మహిళలకు ఉన్నత విద్యపై నిషేధం ఉన్నప్పటికి 1877లో కలకత్తా యూనివర్సిటీ మహిళలకు అవకాశం కల్పించింది.
- 1881లో మద్రాసు, 1883లో బొంబాయి యూనివర్సిటీ కూడా మహిళలకు అవకాశం కల్పించింది.
- కలకత్తా యూనివర్సిటీ నుంచి వచ్చిన తొలి మహిళా పట్టభద్రురాలు- చంద్రముఖి బసు
- భారతదేశంలో 1964లో కొఠారి కమిషన్ ఏర్పాటు చేసే వరకు చార్లెస్ ఉడ్ సూచనలే అమలు చేశారు
- వీరి సిఫారసులతో ఆగ్రాలో 'హలక్‌బంది' పాఠశాలలు తిరిగి ప్రారంభించబడ్డాయి.

దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఆర్కేపురం ఆర్మీ స్కూల్‌లో...

సికింద్రాబాద్ ఆర్కేపురంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** టీజీటీ, పీఆర్‌టీ కౌన్సెలర్, పీఈటీ, ఏవో, ఎల్‌డీసీ, లైబ్రేరియన్, పారామెడిక్, కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** https://apsrkpuram.edu.in

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో..

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో వివిధ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 195
- **పోస్టులు:** స్కేల్-(2, 3,4,5,6) ఆఫీసర్
- **విభాగాలు:** ఇంటిగ్రేటెడ్ రిస్క్ మేనేజ్‌మెంట్, ఫారెక్స్ అండ్ ట్రెజరీ, ఐటీ/ డిజిటల్ బ్యాంకింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 26
- **వెబ్‌సైట్:** https://bankofmaharashtra.in

ఇండియన్ బ్యాంక్‌లో..

దేశవ్యాప్తంగా ఉన్న ఇండియన్ బ్యాంక్ శాఖల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- అప్రెంటిస్
- **మొత్తం ఖాళీలు:** 1500 (తెలంగాణలో-42, ఏపీలో-62)
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** https://www.indianbank.in/career

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: జనరల్ ఎస్సే, సైన్స్ కంటెంట్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కాన్లాన్ పర్వతం ఏ దేశంలో ఉంది?

1. సింగపూర్ ఆసియాన్ సెక్యూరిటీ సమ్మిట్ లేదా షాంగ్రిలా డైలాగ్ ఏ ఎడిషన్ ముగిసింది?
   1. 14 2. 16 3. 21 4. 22
2. డాక్టర్ హెలెన్ మేరీ రాబర్ట్స్ మైనారిటీ కమ్యూనిటీ నుంచి ఏ దేశ ఆర్మీలో మొదటి మహిళ బ్రిగేడియర్ అయ్యారు?
   1. ఇండియా 2. నేపాల్
   3. భూటాన్ 4. పాకిస్థాన్
3. దీన్ దయాళ్ పోర్ట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1. సుశీల్ కుమార్ సింగ్
   2. జీతా అహిర్
   3. గౌరవ్ బెనర్జీ 4. తను సింగ్
4. 2024, జూన్‌లో విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తల్లో కనిపించిన నయన జేమ్స్ ఏ క్రీడతో సంబంధం కలిగి ఉంది?
   1. టెన్నిస్ 2. షాట్‌పుట్
   3. లాంగ్ జంప్ 4. ఆర్చరీ
5. భారత బ్యాట్స్‌మెన్ కేదార్ జాదవ్ ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను ఏ క్రీడకు సంబంధించినవాడు?
   1. హాకీ 2. క్రికెట్
   3. కబడ్డీ 4. ఫుట్‌బాల్
6. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఏ కూటమికి మెజారిటీ వచ్చింది?
   1. ఇండియా 2. థర్డ్ ఫ్రంట్
   3. ఎన్డీఏ 4. పైవేవీకావు
7. జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) యాక్టింగ్ చైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1. నీనా సింగ్
   2.Idashisha Nongrang
   3. విజయభారతి
   4. కరీనాకపూర్ ఖాన్
8. ఏ పరిశోధనా సంస్థ ప్రయోగశాల అంటు వ్యాధి కాని నిషా వైరస్ లాంటి కణాలను (VLPS) ఉత్పత్తి చేసే విధానాన్ని అభివృద్ధి చేసింది?
   1) Raman Research institute
   2) Archeological Survey of India
   3) Agharkar Research Institute
   4) Institute of Advanced Virology
9. న్యూయర్క్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును ఎవరు గెలుచుకున్నారు?
   1. సానియా మల్హోత్రా
   2. కత్రినా కైఫ్
   3. ఆలియాభట్
   4. కియారా అడ్వానీ
10. ఏ రాష్ట్రంలోని సియాంగ్ లోయలో పరాపరాట్రెచినా నీలా అనే కొత్త నీలం రంగు చీమల జాతి కనుగొనబడింది?
    1. తమిళనాడు 2. ఉత్తరప్రదేశ్
    3. అరుణాచల్ ప్రదేశ్
    4. సిక్కిం
11. గాజాతో వివాదం ఉన్నందువల్ల ఇజ్రాయెల్ పాస్‌పోర్ట్ కలిగి ఉన్న వాళ్లపై ఏ దేశం నిషేధం విధించింది?
    1. భూటాన్ 2. బంగ్లాదేశ్
    3. శ్రీలంక 4. మాల్దీవులు
12. దక్షిణ కొరియా ఏ దేశంతో 2018 సైనిక ఒప్పందాన్ని రద్దు చేసుకుంది?
    1. అమెరికా 2. నార్త్ కొరియా
    3. యునైటెడ్ కింగ్‌డమ్ 4. జపాన్
13. భారతీయ రైల్వే ఏ అభయారణ్యంలో ట్రాక్‌పై పందిరి వంతెనను నిర్మించాలని యోచిస్తుంది?
    1) Hollongapar Gibbon Sanctuary
    2) Chakrashila Wildlife Sanctuary
    3) Bhadra Wildlife Sanctuary
    4) Chinnar Wildlife Sanctuary
14. ఏ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8 లక్షల కోట్లను దాటిన 7వ కంపెనీగా అవతరించింది?
    1. రిలయన్స్ 2. టాటా ఎలక్ట్రానిక్స్
    3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    4. అదానీ గ్రూప్
15. ఏ దేశంలో మొదటిసారిగా సజీవ క్యాన్సర్ రోగికి పంది కాలేయాన్ని అమర్చారు?
    1. యూఎస్ఏ 2. యూకే
    3. ఫ్రాన్సిస్ 4. చైనా

సమాధానాలు			
1)3	2)4	3)1	4)3
5)2	6)3	7)3	8)4
9)1	10)3	11)4	12)2
13)1	14)3	15)4	

1. హిందీ సాహిత్య భారతి అవార్డు 2024 ఎవరు ఎంపికయ్యారు?
   1. రమేష్‌చంద్ర షా 2. సీని విశ్వనాథ్
   3. కృష్ణ ప్రకాశి 4. సందీప్ జోషి
2. విదేశీ బ్రోకరేజ్ గోల్డ్‌మన్ సాచ్స్ ఈ క్యాలెండర్ సంవత్సరంలో భారతదేశ (GDP) వృద్ధి అంచనాను 6.7 శాతం నుంచి ఎంతకు పెంచింది?
   1) 6.5% 2) 6.7%
   3) 6.8% 4) 6.9%
3. 'Pravatia' పేరుతో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్(CFD) సాఫ్ట్‌వేర్‌ను ఇటీవల ఏ అంతరిక్ష సంస్థ అభివృద్ధి చేసింది?
   1. జాక్సా 2. సీఎన్ఎస్ఏ
   3. ఈఎస్ఏ 4. ఇస్రో
4. ఇండిగో 2025, జూన్‌లో ఏ నగరంలో జరిగే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) 81వ వార్షిక సాధారణ సమావేశాన్ని నిర్వహించనుంది?
   1. బెంగళూరు 2. ముంబయి
   3. హైదరాబాద్ 4. న్యూఢిల్లీ
5. QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం ఏ యూనివర్సిటీ మొదటి స్థానంలో నిలిచింది?
   1. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్
   2. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
   3. ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్
   4. హార్వర్డ్ యూనివర్సిటీ
6. చంద్రుని కోసం ప్రామాణిక సమయ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి 'నాసా' ఏ అంతరిక్ష సంస్థతో కలిసి పనిచేసింది?
   1. జాక్సా 2. సీఎన్ఎస్ఏ
   3. ఈఎస్ఏ 4. ఇస్రో
7. సాయుధ దళాల కోసం ప్రత్యేక టెలిమానస్ సెల్‌ను ఏర్పాటు చేసేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఎవరితో ఒప్పందం కుదుర్చుకుంది?
   1. డబ్ల్యూహెచ్‌వో
   2. యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్
   3. వరల్డ్ బ్యాంక్
   4. నీతి ఆయోగ్
8. సోనాక్షి సిన్హాకు యూఏఈ గోల్డెన్ వీసా లభించింది. ఈ వీసా ఎన్ని సంవత్సరాల వరకు చెల్లుబాటు అవుతుంది?
   1. 5 2. 20
   3. 10 4. 15
9. మార్గదర్శక డిజిటల్ లైబ్రరీ ప్లాట్‌ఫామ్ అయిన రాష్ట్రీయ ఇ-పూస్కలయ కోసం సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి పాఠశాల విద్యాశాఖ కింది వాటిలో దేనితో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?
   1. చిల్డ్రన్స్ బుక్ ట్రస్ట్
   2. బహా'ఐ పబ్లిషింగ్ ట్రస్ట్
   3. నేషనల్ బుక్ ట్రస్ట్
   4. థింక్ ట్యాంక్ బుక్
10. కమర్షియల్ వెహికల్ లిమిటెడ్ (TMLCVL) అనేదాన్ని వాణిజ్య వాహన వ్యాపారం కోసం పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఏ కంపెనీ ఇటీవల ప్రకటించింది?
    1. టాటామోటార్స్ లిమిటెడ్
    2. మహీంద్ర అండ్ మహీంద్ర
    3. సుజుకీ మోటార్ కార్పొరేషన్
    4. మెర్సిడెస్ బెంజ్
11. గుడ్లెప్ప హళ్లికేరి మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా 2024 కోసం ప్రతిష్టాత్మక గుడ్లెప్ప హళ్లికేరి అవార్డుకు ఎవరు ఎంపిక య్యారు?
    1. నీలి బెండపూడి
    2. సిద్ధలింగా పట్టణశెట్టి
    3. సౌమ్య సరిహా
    4. దీపికా మిశ్రా

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

12. 2024, జూన్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బోర్డు దాని అనుబంధ సంస్థ కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్ ఇన్యూరెన్స్‌లో ఎంత శాతం షేర్ హోల్డింగ్‌ను ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ మార్గంలో మళ్లించే ప్రక్రియను ప్రారంభించింది?
    1. 10 శాతం 2. 20 శాతం
    3. 30 శాతం 4. 15 శాతం

సమాధానాలు			
1)3	2)4	3)4	4)4
5)2	6)3	7)2	8)3
9)3	10)1	11)2	12)1

1. ఆస్ట్రో టూరిజాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో భారతదేశంలోని ఏ నగరం మొదటి నక్షత్ర సభను నిర్వహించింది?
   1. బెంగళూరు 2. ముస్సోరీ
   3. భువనేశ్వర్ 4. ముంబయి
2. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నోటాకు అత్యధిక ఓట్లు నమోదైన నియోజకవర్గం ఏది?
   1. ఇండోర్ 2. అయోధ్య
   3. సూరత్ 4. గోపాల్‌గంజ్
3. ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా(CEO) ఎవరు నియమితులయ్యారు?
   1. గౌరవ్ బెనర్జీ
   2. జీతా అహిర్
   3. సతీష్ నాయర్
   4. తను సింగ్
4. ఇటీవల పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇండియా ఇన్యూరెన్స్ MD&CEOగా ఎవరు నియమితులయ్యారు?
   1. సమీర్ బన్సాల్ 2. జీతా అహిర్
   3. గౌరవ్ బెనర్జీ 4. తను సింగ్
5. 2024, జూన్‌లో విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తల్లో కనిపించిన సర్జన్ బోత్ సింగ్ కింది వాటిలో ఏ క్రీడతో సంబంధం కలిగి ఉన్నారు?
   1. టెన్నిస్ 2. ఆర్చరీ
   3. బ్యాడ్మింటన్ 4. షూటింగ్
6. సైబర్ నేరాలకు పాల్పడే మొబైల్ నంబర్‌లను బ్లాక్ చేయడంలో దేశంలోనే ఏ రాష్ట్ర పోలీసులు మొదటి స్థానంలో నిలిచారు?
   1. ఉత్తరప్రదేశ్ 2. గుజరాత్
   3. హర్యానా 4. పంజాబ్
7. ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ ద్వారా దిలీప్ బోస్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఎవరికి లభించింది?
   1. దీపక్ షెనోయ్
   2. నీలి బెండపూడి
   3. శాంతి లక్రా
   4. నర్ సింగ్
8. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 సిక్సర్లు కొట్టిన ప్రపంచంలోనే మొదటి క్రికెటర్‌గా ఎవరు నిలిచారు?
   1. విరాట్ కోహ్లీ 2. రోహిత్ శర్మ
   3. అజింక్యా రహానే
   4. ఎం.ఎస్ ధోని
9. 3వ ఇండియన్ ఎనలిటికల్ కాంగ్రెస్ ఎక్కడ జరిగింది?
   1. ఐఐటీ మద్రాస్
   2. ఐఐఎస్ఈ బెంగళూరు
   3. బీహెచ్‌యూ
   4. సి.ఎస్.ఐఆర్-ఐఐపీ డెహ్రాడూన్
10. కాన్లాన్ పర్వతం ఏ దేశంలో ఉంది?
    1. చిలీ 2. ఇండోనేషియా
    3. ఫిలిప్పీన్స్ 4. మెక్సిక్
11. షేక్ సభా ఖలీద్ అల్ సభా ఏ దేశానికి నూతన యువరాజుగా నియమితులయ్యారు?
    1. కువైట్ 2. యెమెన్
    3. తువాలు 4. హంగేరి
12. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ ప్లాంట్‌ను ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    1. నాగాలాండ్ 2. మణిపూర్
    3. సిక్కిం 4. మేఘాలయ
13. టైగర్ రిజర్వ్‌లో భారతదేశ మొదటి బయోస్పియర్ ఏ జాతీయ ఉద్యానవనంలో ప్రారంభించారు?
    1) Khaziranga National Park
    2) Rajaji National Bank
    3) Madhav National Park
    4) Corbett National Park
14. అరుణ్-3 జలవిద్యుత్ ప్రాజెక్టును ఏ దేశం ప్రారంభించింది?
    1. భూటాన్ 2. శ్రీలంక
    3. బంగ్లాదేశ్ 4. నేపాల్

సమాధానాలు			
1)2	2)1	3)3	4)1
5)4	6)3	7)4	8)2
9)4	10)3	11)1	12)3
13)2	14)4		

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639